మద్రాసు ఆఫీసు
5/149, బ్రాడ్వే, జి. టి. మద్రాసు


ఏమండోయ్! చూచారా ఈ నవర్సులు?
THE NATIONS CHOICE
సావరిన్ స్వీట్స్

సపత్ లోషన్
తామర, గజ్జి, ఎగ్జిమా మున్నగు చర్మవ్యాధులకు అమోఘమైనది. ప్రతిచోట అమ్మబడును
SAPAT & CO., (13) BOMBAY 2.
మద్రాసు ఏజంట్లు: జె. బల్లాభాయ్ అండ్ కో.
260 చైనాబజారురోడ్డు, మద్రాసు.

ONCE AGAIN AT LESS THAN Half Price.
FOR 15 DAYS ONLY.
WRIST WATCHES MADE IN FAMOUS SWISS... FACTORIES. EACH...GTD. 5 YRS.

GERMAN POCKET WATCH... 26/- 11/-
" SUPERIOR QUALITY... 28/- 13/-
ENGLISH ALARM TIME PIECE 36/- 19/-

No.535, SIZE 6½"
5 JEWELS ROLLED GOLD 36/- 34/
15 JEWELS " GOLD 56/- 45/-
15 " R.GOLD 20 MICRONS 60/- 48/-

NO-536, SIZE.10½
13 SIZE CHROME CASE 28/- 18/-
5 JEWELS CHROME " 54/- 28/-
15 JEWELS ROLLED GOLD 98/- 48/-
15 J. " " 20 MICRONS 120/- 52/-

NO.537, MIRAJ SHAPE SIZE 6½"
5 JEWELS CHROME CASE 45/- 22/-
5 " ROLLED GOLD " 52/- 25/-
POSTAGE FREE ON ORDER FOR 2
H. DAVID & CO.
POST BOX NO 11424 (CALCUTTA.

స్వర్ణవాహిని

(5-వ పేజీ తరువాయి)

డాలకర్ర జ్వార్టు చేతిలో నుంచి అమాంతం గాలిలోకి ఎగిరి చక్రబాణం తిరిగినట్టు గిరగిరగిరా తిరిగి, తివ్వన పోయి గోడకి కొట్టుకుని, మళ్ళీ ధామ్మని జ్వార్టు తిలకొచ్చి కొట్టుకుని నేలమీదపడి గుణగుణా మూలకు కొర్లిపోయింది.

'ఎవ్వడురా నువ్వూ!' అని గర్జించాడు జ్వార్టు!

'ఏం పనుండొచ్చావ్!' అని అరుచుకున్నాడు రెండో కంకాష్టుడు.

'నేనా అండీ!'-అంటూ అతివినయంగా చేతులు నలుపుకుంటూ ప్రారంభించాడు పొట్టితాతి; 'బీదవాణ్ణండీ-చలేస్తుంటేనూ-మీ పొయ్యిదగ్గిర కొస్త చలి దీర్చుకుందామనీ...'

'చాలు చాలు-బయిటికి నడు - మాయింట్లోవున్న తేవఁ చాలకనా-వంటిల్లంతా కప్పలగుంట చేస్తున్నావ్.'

'చూశారూ!-ఎంత చలియీదురుగావుందో-ఈ చలిలో ముసలాణ్ణి బయటికి తోల్తారా? - ముసలాణ్ణన్న సంగతి ఋజూ కావలిస్తే ఇంకా, యీ జుట్టు చూడండి - ఎలా తెల్లబడిపోయిందో-వామాట అబద్ధమైతే.

'జడిల బ్రతికిలా వున్నావ్ - ఆ వెంట్రుకలుచాలవురా పెచ్చగావుంటానికి - నడూ ముందు బయటికి!' రెండో కంకాష్టుడు రాక్షస గొంతెట్టుకు అరిచాడు.

'వెల్లకవుంటానుటగానీండి—నాకే, కడుపులో పిల్లికూసలు అరుస్తున్నాయండీ—మహాచెడ్డ ఆకలి మండుకుపోతోంది. కాస్త యేదేనా యిలా పడేయించండి మీకు పుణ్యముంటుంది.' అన్నాడు విచిత్రాల మూరి వెటకారంతాతి.

'నీబోటి గద్దముక్కు వెధవల్ని మేపటానికి యిక్కడి పెట్టుకొచ్చునా నుకుకున్నావా?'

'పదాముందు!'— హాన్సు గద్దించాడు.

'పరేడు మెతుకులు బాబూ!'—

'నడూ-బయటికి'- జ్వార్ట్ గోడ్రించాడు.

'కరుణించండి బాబులు!-

'హామ్మంటే మేకలా యేవిఁట్రా ఇంకా మెహేహే అంటూ కూర్చున్నావ్. అంటూ హాన్సు అమాంతం తాతిమీదికి ఉరికి జుట్టుపట్టుకోబోయాడు. తాతిని ఇలా ముట్టుకున్నాడో లేదో, హాన్సు, అప్పడాల కర్రలేచి పడే, గాల్లోకి లేచి చక్రబాణం తిరిగి గోడకి పోయి, ధామ్మన కొట్టుకుని తెసుకున్న నెలమీద చలిమిడి ముద్దలాపడ్డాడు. ఆ విద్దూరం చూసి పెద్ద కంకాష్టుడు అగ్గయిపోయాడు. ఎలుగ్గడ్డులా గోంగ్రించి. తాతిమీదికి దూకాడు. తాతిని ముట్టుకోగానే వాడికి అదే శాస్తి— చిత్తిర లిళ్లలా ఎగిరాడు, తలగోడకి గుద్దుకుని ఫిరంగి మోత యోగింది. కంకాష్టులిద్దరూ గోడమూలయాలిగిలబడి నాలికలు బయటికి జాపి గొడ్డు మూలుగు మూలుగుతున్నారు. వాళ్ళిద్దరి మధ్య అప్పడాల కర్ర నక్కి కూర్చుంది.

ఈలమీద, 'అపరాతినామనా!' అంటూ హుషారు చేశాడు తాతి. బడాగోల్ నేలమీద నుంచి లాగి ఎడంచేతి మీదికి జోగా విసిరేసుకున్నాడు. బాగా పీతీసి కెత్తిమీద పెట్టుకున్నాడు-కాడీలా వంకరగా ఒక వేపుకి. గోర్రెపాటేలు మీ సాలు, మగోచుట్టు, గిర్రున తిప్పేశాడు- 'చల్ చల్ రెనవజవాన్!' అంటూ బయల్దేరాడు.

'అరె! పల్లి హామ్మన్నారుగా— సరే వెడతాను— మళ్లా అర్ధరాత్రి దర్శనమిస్తాను. అదే మీకు నా ఆఖరి దర్శనం'

'ఈ తెడవ మళ్ళాయీ చాయల కనిపిస్తే...'అంటూ యేవిఁటో పణగబోయాడు జ్వార్ట్. ఈ వాక్యం పూర్తి కాకముండె, టాప్పున తలుపు విసిరేసి తాతి బయటికి చక్కాబోయాడు. ఒక తెల్లటి మబ్బు, కొట్లు పారజాపి గోడపక్కని యాలిగిల బడివున్న కంకాష్టుల వంక, కిటికీలోనుంచి తొంగిచూసి, 'యిజ్' మని యాలేసుకుంటూ కొండమీదికి ఎగిరిపోతోంది. హుషారుగా గాలిలో ఫల్టీలు కొడుతూ. అలా కొండ మలుపులోకి వచ్చేసి 'జిలుమని' చిమ్మిరి గొట్టాం గొట్టినట్టు వర్షం కురవటం ప్రారంభించింది.

'చాలా గొప్పపని చేశావు గాని, ఇలా యేమి' అన్నాడు. జ్వార్ట్ గ్లాక్వంక కోపంగా చూస్తూ. 'ఆ మాంసం తీసుకొచ్చి యిలా తినకపోయావ్! —నీకు యిమ్మన్న సరిగా తిన్నాలు తగ్గట్లంలేదు - పొమ్మన్న కొన్నిందా- అతే! ఇన్నేనిటి ఇక్కడ సుక్కెందుకు కోశావ్'—

'ఇవ్వాళ నాకోసుక్క పెడతానన్నావుగా అన్నాయ్'—

'పిడకలో!— మజ మజాగా కొవ్వు నోరూరుతూ వుండగా, గరం గరంగా తిందా మనుకున్నా వన్నమాట!— నీ మొహాన యింతి పిసరేనా పెస్తా వేమో చూడు—పో! నాయెదుట్నుంచి లేచిపో!— నేను మళ్లా కకసేదాకా - ఆ బొగ్గుల కొట్లో యేడు!'—

కళ్లనీళ్లు గారుస్తూ గ్లాక్ వంటింట్లోనుంచి బొగ్గుల కొట్లోకి వడిచాడు.

ఆ కంకాష్టు లిద్దరూ, కూర్చుని ఆమాంబమంతా బొజ్జలు విరగతిన్నాగు. మిగిలిందితీసి బీగునాలాలో దాచి తాళం పెట్టేశారు. తింటి తిన్న తిరవాతి, ఇప్పమొచ్చినట్టు తిప్పదానసి, నిద్దరకి బడ్డారు.

ప్రొద్దు పోయినకొద్దీ వర్షం జోరై పోయింది. గాలి భీభత్సంగా గర్జించతోంది. ఉరుములూ మెరుపులూ ఫెళ ఫెళా ఆకాశం విరిగి కొండలమీద పెణక తిరవాతి పెణక కూలిపోతున్నట్టు ప్రళయంగా వుంది. తిప్పదాగిన తిమిందంలో కంకాషులు, కిటికీ తలుపులు మూయడం కూడా మరిచిపోయారు. తలుపుకు రెండో ఇనప ఘడియన్నా వెయ్యలేదు. దాదాపు అర్ధరాత్రి కావచ్చింది. తలుపు ఘడియ విరిగి ధఢేల్ మని పెద్ద దప్పుడైంది.

ఆ దప్పుడుతో వాళ్లిద్దరూ తుళ్లిపడి లేచారు.

'ఎవడక్కడ!' అని గర్జించాడు. జ్వార్ట్, మామూలు ధోరణిలో నే.

'నేనే మిత్రమా!' అన్నాడు పొట్టితాతి.

కంకాష్టులిద్దరూ కళ్లు తెరచి చుట్టూ చూసుకున్నారు.

ఇదియావత్తూ తెపకల తిరణాలాగా నీళ్ళతో నిండిపోయివుంది. కిటికీలోనుంచి, సెర్చిలైటు వేసినట్టు ఒక పెద్ద కాంతి, కిటికీలోనుంచి లోపలున్న నీళ్ళమీగదా కాస్త వ్యాపించివుంది. ఆ కాంతిలో తెల్లటిదండులూ ఒక నురుగు తెపక కనుపించింది. ఆ నురుగు తెపకమీద, బాలీసుమీద, రాణాప్రతాప్‌లా, నీలిగా ఆనుకు కూర్చునున్నాడు పొట్టితాతి. కోనుటోపీ, గట్రా, యావత్తు పటాటోపంతోనూ. ఇంటిమీది కప్పు యావత్తూ లేచిపోయి వుండటంచేత, టోపీమీది తురాయి కప్పుకు పొడుచుకుంటుందనే భయమేమీ లేకుండా మెడదర్లాగా నిక్కబొడుచుకుని మాట్లాడుతున్నాడు.

'మిమ్మల్ని ఇబ్బంది పెట్టవలసి వచ్చినందుకు చాలా విచారిస్తున్నాను —పాపం మీపక్కలన్నీ తోపతోపగా తిడిసిపోయాయలే వుంది. మీకు అంతిగా యిక్కడి బాధగా వుంటే మీ తిమ్మిడు పడుకున్న బొగ్గుల గదిలోకి వెళ్లండి. అగదిమీది కప్పు మాత్రం చెక్కు చెదరకుండా మిగిల్చాలేండి'—

ప్రాణాలు దక్కిందే చాలునని కంకాషులిద్దరూ బొగ్గులకొట్టు వేపు పరుగెడుతున్నారు.

'ఇదిగో! పెద్దమనుషులు! అక్కడ బొగ్గులకొట్లో కిటికీలో నా విజిటింగ్ కార్డు పెట్టాను గాని చూసుకోండి— ఈ అందాలసీమకు ఇదే నా కడపటి రాక', అన్నాడు తాతి.

'దేవుడు రక్షించి'—అన్నాడు జ్వార్టు ఇంకా కచ్చగా నే. కిటికీలోనుంచి వ్యాపించిన కాంతి రేఖలు నుడుచుకు పోయాయి. తాతి అదృశ్యమై పోయాడు.

ప్రొద్దు పొడుస్తోంది. కంకాషులిద్దరూ బొగ్గులకొట్టు కిటికీలోనుంచి బయటికి తొంగిచూచారు. ఆందాల సీమయావత్తూ అధ్వాన్నపు సీమై ఏట గలిసిపోయింది. చెట్టూ చేమా, పంటా పైరూ, గొర్లుగోదా అన్నీ వరదనిబడి లోయలోనుంచి బయటికి కొట్టుకు పోతున్నయ్. బొగ్గుల కొట్టూ ముగ్గురుసోదరులూ మినహా యింటో నున్న పాకుతోడిను మిగల్లేదు. ధాన్యం, ధనం, పిండీ, బిళ్ళగాళ్ళూ అన్నీ సర్వనాశనమైపోయినై. లబోదిబో మని నెత్తీ నెత్తీ బాదుకుంటూ కంకాషులిద్దరూ కిటికీలో కూలబడిపోయారు. కిటికీలో విజిటింగ్ కార్డు ఒకటి నాళ్ళకంట బడ్డది—గాలితీ గల్లాంటి తమాషా అక్షరాలతో:



విజయకమర్షియల్ బ్యాంక్ లి.
హెడ్ ఆఫీసు:— విజయవాడ
బ్రాంచీలు:- విజయవాడ, గవర్నరుపేట (విజయవాడ) నూజివీడు, మంగళగిరి, ఏలూరు, కొవ్వూరు, తణుకు, తెనాలి.
సీజనుడిపాజిట్లు
8 మాసములనుంచి 9 మాసములవరకు సీజనుడిపాజిట్లు రు 100/-లు లగాయతు అంగీకరింపబడును. సంవత్సరమునకు రు 100 కి రు 4-0-0 చొ॥ వడీ యివ్వబడును. రు 10,000/-లకు అంతకు పై మొత్తములకు ప్రత్యేకవడీ రేట్లు యివ్వబడును.
మ. సూర్యనారాయణ,
మేనేజింగ్ డైరెక్టర్

గర్విత:

డ డ డా!

శ్రీ కామిరాజు నరసింహారావు

పాత్రలు

ఆయన; ఆవిడ; అమ్మాయి

ఆయన: ఏయ్‌పిల్లా, యిటురా.

ఆవిడ: ఏమండీ, మీకు ఎన్నిసార్లు చెప్పాలి?

ఆయన: ఏమని?

ఆవిడ: ఏమని ఏమిటి? పెళ్ళికెదగిన కూతురు వుండికూడా ఏమిటి మీకీ దుర్బుద్ధి? మీకెన్ని సార్లు చెప్పినా 'పిల్లా' అని పిలవకూడదు మానరేం?

ఆయన: మరిఏమని పిలవమంటావో చెప్పవుగదా! 'ఏమే' అనడానికి పిల్లేదు గదా! స్త్రీలకి సమానహక్కులు, స్వాతంత్రం వున్నరోజులాయె. పేరు పెట్టి పిలుద్దామా అంటే నాకే సిగ్గేస్తుంది. సుబ్బమ్మా, సుబ్బులూ, సుబ్బీ,—ఆ పేరు మార్చుకోవే అంటే వినవుగదా! మరి నాకు "పిల్ల" తప్ప వేరే గతి ఏదీ?

ఆవిడ-సంతోషించాం లెండి, తెలివిది. పెద్దలు పదిమందీ ముచ్చటగా పెట్టుకున్న పేరు—వెంకటసుబ్బలక్ష్మీ అని ఒక్కసారి నోరారా పిలుస్తా రేమోనని చూస్తాను—అబ్బే-ఊహు-ఎప్పుడూ పిల్లే—మాయ 'పిల్ల'!!!

ఆయన-సంతోషం నాస్తి!

ఆవిడ-ఏడిచినట్టే వుంది.

ఆయన-దుఃఖం నాస్తి!!

ఆవిడ- అదిసరే కాని, మన అమ్మాయి...

ఆయన-నాస్తిబంధు సహోదరః!!!

ఆవిడ: ఎప్పుడూ యింక ఏదిపడితే అదేనా ఏమిటి?

ఆయన: ఆ ఆ ఏమిటన్నావు? మన అమ్మాయి ఏమయింది?

ఆవిడ: ఏముంది అవడానికి? ఏమీ లేదు.

ఆయన: అలుక మానవుగదా చిలుకా! సంగతి చెప్పవే పిల్లా!!

ఆవిడ: అదుగో మళ్ళీ - అవును, మన అమ్మాయి ఆ మేడమీద అతినితో కలిసి - ఊ - అదే కబుర్లు - అవేమి మాయదారి కబుర్లో గాని - అయితే అతిగాడికి పెళ్ళి అయిందన్నారుగదా - భార్యను తెచ్చుకోడేమండీ?

ఆయన: భార్యను త్వరలో తెచ్చుకుంటానంటే నే గదా మనం యిల్లు అద్దెకిచ్చాం!

ఆవిడ-మరి తేడేమీ అని నేను అనడం.

ఆయన-ఆ ఆ! అదే నేనూ అనడం.

ఆవిడ-అర్థం పర్థం లేకపోతేసరి ఎప్పుడూ వెళ్ళాకోళ్ళమేనా? సరిగ్గా మాట్లాడలేకపోతే, పోయి పనిచూసుకుంటాను.

ఆయన- వేళాకోళంకాదే - అతను అట్లా అనబట్టేగదా మనం యిల్లు అద్దెకిచ్చాను అని నేను అన్నాను.

ఆవిడ-మీతో పెళ్ళి అయింది అన్నాడన్నారు.

ఆయన-అవును, రెండు మూడు నెలల్లో భార్యను పిల్చుకువస్తానన్నారు.

ఆవిడ-అవునుగదా!- మరి మూడు నెలలయినా పిలిపించుకోకపోవడానికి కారణం కనుక్కోండి. వాళ్ళ వరస చూస్తే యీరోజుల్లో పిల కాయల ప్రేమగోల జ్ఞాపకం వస్తుంది. ఏమో ఎంతికైనాతినును మీ కూతురు, మా వేలువిడిచిన తిమ్మిడికిచ్చి ముడి పేసేయ్యొద్దండీ అంటే విన్నారుగాదు. ఇప్పుడే అఘాయిత్యం పిల్లఏంచేస్తుందో గదా!

ఆయన— తిప్పు తిప్పు! 'పిల్ల' అనరాదు.

ఆవిడ- బాగావుందండీ మీవరస!

ఆయన- ఆ అ-అదే నేను అంటున్నది.

ఆవిడ- (విసుగ్గా) ఇంకెలామ్మాయీయనతో వేగడం?

ఆయన- చెప్పవే! వింటూనే వుంటిని గదా? కొంగ్రెసుమంత్రుల ఉపన్యాసాలన్నా ఇంతేయిదిగా ఎప్పుడన్నా విన్నానా?

ఆవిడ- మూడు నెలయినా పెళ్లాన్ని యెందుకు తెచ్చుకోలేదో, అసలు పెళ్ళయిందో లేదో గతి గాకనుక్కుని తేల్చండీ! అసలు దీనికి దుర్బుద్ధి ఏమిటో అర్థంకాదు. ఏదన్నా అంటే మీదపడి కరచినంత పనిచేస్తుంది. దాన్ని కాస్త గట్టిగా అనండి. ఎప్పుడూ పల్లెత్తుమాటయినా అనరు దాన్ని మరీ రాలుగాయి అయిపోయింది.

ఆయన: ఆఁ ఏమన మన్నావు?

ఆవిడ: నాతిలకాయు!

ఆయన: ఛ ఛ-నీతిల కాయని దాంతో నేనెల్లాగ అనేదే? వేరే యింకోటి చెప్పు.

ఆవిడ: (లేచిపోతోంటే పట్టుకుని ఆపాడు)

ఆయన: గట్టిగా అడుగుతాను లేవే ఇప్పటి బ్రహ్మచారులపైన నీకు అసలు నమ్మకంలేదు. కాబట్టే, ఈకండిషన్ పెట్టావు. నువ్వు బుద్ధికి బృహస్పతివి గదే!

ఆవిడ: చాల్లెండి.

ఆయన- అమ్మాయేది- దాన్నికదిపితే వ్యవహారం తేలిపోతుంది. అమ్మాయ్- ఓ అమ్మాయ్- ఎక్కడికెళ్లింది యివాళ కాలేజీకి వెలవేగదా?

("వస్తున్నా నాన్నా" అని కేకేస్తు అమ్మాయి ప్రవేశం. వర్ణిన అనవసరం. ఊహకి వదిలివేయబడింది.)

అమ్మాయి- ఏం నాన్నా?

ఆయన- అయితే, అమ్మాయి మేడమీద అతిను పెళ్ళిపోయాడా?

అమ్మాయి- (నసుగుతో) ఏమో, నాకేం తెలుసు?— వెళ్ళేవుంటారు.

ఆయన- అయితే, అమ్మాయి, అతను చాలా మంచివాడులాగ వున్నాడే?

అమ్మాయి- అవున్నాన్నా. చాలా పెద్దమనిషి. ఎన్నికథలు వ్రాశారనుకున్నావు నాన్నా. ఆయన.....

ఆవిడ: చాల్లె-సిగ్గయినా లేదు. నెగ్గవ పొగడ్తలూ నువ్వూను. అంతూ పొంతూ లేదు. పెళ్ళి కావలసినదానివి

అమ్మాయి: (మాతి ముడుచుకుని) నాన్న అడిగితే నే చెప్పానా, ఊరికే నా చెప్పానా? ఏం నాన్నా?

ఆయన: అవునే, నేనడుగుతేనే చెప్పింది అమ్మాతో నీకాడుకు తేనాతో చెప్పు. అయితే అతనికి పెళ్ళికాలేదట నిజమేనా?

అమ్మాయి: ఏమో ఆవిషయం నాకేం తెలుస్తుంది? నాకేమవసరం?

ఆవిడ: అది కాదే!నువ్వుఆస్తమానూ ఆగదిలోనే గదా తిరలబడేది! సినిమాలూ నాటకాలూ అడిపాతిడిపామాక్కలవుతూనే వుండె!

ఆయన: నీకేం మతిపోయిందా ఏమిటి? నేను దాన్ని అడుగుతేమ్మాయ నీనొడవేమిటి?

ఆవిడ: సరే. మీగూమీగూ గోతిలో దిగండి. ముగ్ధ నాకేం? (వెళ్ళిపోయింది.)

ఆయన: అయితే, అమ్మాయ్- నాతో దాచకు, నిజం చెప్పు.

అమ్మాయి: నాకు తెలీదు నాన్నా.

ఆయన: నాదగ్గిర దాస్తావుటే, పిచ్చిదానా? అమ్మదగ్గర అంటే అన్నావులే.

అమ్మాయి: మరీ-మరీ...(మెల్లగా) నాకూ అనుమానంగా నేవుందినాన్నా.

ఆయన: ఆఁ-అదీ-అల్లాగ దార్లోకిరా మరీ-ఏం? ఎందువల్ల?

అమ్మాయి: ఒకసారి నేను అడిగితే, "మానసికంగా అయింది. భౌతికంగామాత్రం కాలే"దన్నారు.అంతా పక్షికవిత్వం నాన్నా!!

ఆయన: మరి నాతో వివాహమైందన్నారు!

ఆయన: మీరు "భార్యాని తెచ్చుకుంటారా?" అంటే, రెండు మూడు నెలల్లో తెచ్చుకోలేక పోతానా అని 'పరో' అన్నారట.

ఆయన: ఓరి—వీడి...ఒట్టి లాయరు లాగ వున్నాడే; ఔరౌరా! మీ అమ్మపథకం ఉట్టినే కొట్టుకుపోయిందిగదా; అయితే రేపే అతిన్ని పొమ్మని చెప్పాలి.

అమ్మాయి: ఎందుకు నాన్నా పిల్లి పొమ్మని చెప్పడం?

ఆయన: బ్రహ్మచారికి యిల్లివ్వడానికి ఒప్పుకోదే మీ అమ్మ.

అమ్మాయి: నాన్నా-నువ్వూ అల్లాగే అంటావుగదా-వీధి చివర శాంతి చూడు. నెమ్మదిగా నేవుండి పక్కింటాయనతో షికార్లుకొడుతుంది. ఇప్పుడు...కూడాట మరి పెళ్లయినవాళ్ళే యిల్లాగ అఘోరిస్తున్నారే!!

ఆయన: అయితే, అమ్మాయ్. అతను ఎల్లాగ వున్నాడన్నావు?

అమ్మాయి: ఛీ-పో నాన్నా.

ఆయన (గట్టిగా) ఏమే పిల్ల-నీకో శుభవార్త.

అమ్మాయి: నేను బోలెడు పుస్తకాలు చదువుకోవాలి నాన్నా-ఒక్క మిక్కు బాగా చదివితే కాస్తు తిప్పకవస్తుందన్నారు మా ప్రొఫెసరు (వెళ్ళిపోయింది.)

ఆవిడ: ఆఁ-వచ్చేఁ-(వచ్చి) ఆఁ-ఏమిటి-శుభవార్తన్నారు. మా యింటి దగ్గర్నుంచి ఈ తిరం ఏంరా లేదుగదా!

ఆయన: మన మేడమీద ఉన్న అతను ప్లీడరే!

ఆవిడ: ప్లీడరేమిటి? కాలేజిలో లెక్చరరులుగదా!

ఆయన: అది సరలేవే-అతనికంకా పెళ్ళే కాలేదుట!!

ఆవిడ: ఆఁ- కానేలేదూ?- ఆరి అబద్ధాలకోరూ! మీతో పెళ్ళియిందని అబద్ధం ఆడడానికి అతినికి నోరెలాగ వచ్చిందో? ఇదేం పెద్ద మనుష్యులయిల్లమకున్నాడా మరే మన్నాడా? బ్రహ్మచారికి యిల్లు యివ్వము అని స్పష్టంగా చెప్పివప్పుడు ఎందుకీగాదగా చేశాడో కనుక్కోకతేమండీ? కుర్చీలో కూలబడ్డాడు కుప్పలాగా!

ఆయన: పోనీ, కాస్సేపు మంచం మీద నడుం వాల్చుమన్నానా ఏమిటి?

ఆవిడ: అఘోరించినట్టేవుంది— పెళ్ళాన్ని తెచ్చుకుంటా నన్నాడు కదా—ఎక్కణ్ణుంచి తెస్తాడో తెమ్మనండి ఏర్పాటుంచి — లేకపోతే, మర్యాదగా నడవమనండి.

ఆయన: ఏరుదాకా ఎందుకే— లంకంతి యిల్లు మనదే వుండకేకా!!

ఆవిడ: (నిర్ఘాంతిపోయి) ఆ- నేనను కున్నంతా అయింది-ఛీ-ఛత్రపచం. అంతా పోకిరీ అయిపోయింది. ఆ నవ్వేమిటి? వకిలినవ్వు-ఒళ్లు మండుకొస్తుంది.

ఆయన: కుళాయిలు కట్టేశారా ఏమిటి ఖర్మ!!

ఆవిడ: నీస్సలేక పోతేపరి! ఇంతికీ తిండ్రీ కూతుళ్లు ఒక్కటయ్యారన్న మాట. ఇంతికీ యీకొంపలో నామాట ఎప్పుడు నెగ్గిందిలెండి. హరి భగవతుడా!

ఆయన: (పాడుతో) డడడా-డడడా-.

ఆవిడ: మీతో కాపురం చేసే అంతికంటే ఏమవుతుందిలెండి. ఇంతికీ అతిన్ని అడిగి అవహరించేరా? (కుర్చీలో కూలబడింది).

ఆయన: రేపు!;

విచిత్రాభాస

సిరివాణి

"అన్నం బహు కుర్వీత తద్వ్రతకిన"

అధికారాహంకారోత్పత్తి చేయ్యుకపోతే డొక్క చిరుగుతుంది—అని ఉద్ఘోషించుకున్నాయ్ ఉపనిషత్తులు. అధికారాహంకారోత్పత్తి పరమ ప్రలింగా అనుష్ఠించాలన్న ఆదర్శానికి అనుగుణంగా కాంగ్రెసువాళ్లు గుక్కిట్లోగులను తమ యెన్నికల చిహ్నంగా అంగీకరించారు. ట్రాక్టర్ విధానం స్వీకిస్ గైలింజను పట్టాలు తిప్పి ఫ్లీట్‌కొట్టినట్టు తెలక్రింగులు కొట్టటంతో బసవదేవుళ్ళను ఆశ్రయించితేనే తప్ప శివసాయుజ్యం గురభుని తేల్చుకున్నట్టున్నారు. శైవ సాంప్రదాయరీత్యా హర్షించదగ్గసంగతే. అయితే దుర్మునగుక్కి టెట్టు తుంగమేస్తుంటే, తూర్పారబట్టిన ధాన్యం డొంకలుపులో యెలుగ్గొడ్లు మేసి పోకుండా చూసుకోవాలి.

కమ్యూనిస్టుల చిహ్నం 'కంకి-కొడవలి'—సాగుకాలంలో సమ్మెజేసినా సాలాఖరున (వోట్ల) పంట కోసుకోవటానికి సన్నద్ధులు కావటం మెచ్చదగిన సంగతి. 'గున్నేవాడిదే భూమి' అని కమ్యూనిస్టులు చెడుతున్న కేకలపరమార్థ మేమిటో ఇప్పుడు మనకు స్పష్టంగా తెలుస్తోంది.'దున్నేవాడికి భూమి (మట్టి)—దూసుకుతినేవాడికి ధాన్యం.'

సోషలిస్టుల ఎన్నికల చిహ్నం, ఊడలు కూడా దిగిన మర్రిచెట్టు. సాగుసాంపులు గలిగి కరంగరంగుల కాయలూపించెలా కూడా వున్నట్టున్నాయిగాని—అనుభవానికి అక్కరకు వొచ్చేవిగావు—మేడిపళ్లతంతు. వటవృక్షం మటుకు జెడలు విరబోసుకుని, పగలే చీకట్లు సృష్టించుతూ ప్రహ్లాండంగా వుండి-గబ్బిలాలకూ, కబోధిపక్షులకుఆవాసయోగ్యంగా. చెట్టుతొర్రల్లో కొండచిలువలు కూడా కొన్నిదూరితే దూరవచ్చు.

అభయహస్తమో, శూన్యహస్తమో అర్థంకావటం లేదుగాని ఫార్వర్డ్ బ్లాక్ (రాయికర్ పక్షం) వాళ్ల చిహ్నం అయిదువేళ్లు గల హస్తం. దొడ్డో అలాంటి దేదైనా మొలిస్తే ఆ యిల్లు పాడుబెట్టాలంటారు. శుభమా అంటూ ఈ మొండిచెయ్యేవిటి చెపుమా?

కి. మ.—అంటే కింకర్తవ్యతా మాంధ్యం అని కాదు—కిసాన్ మజ్దూర్ పార్టీ చిహ్నం గుడిసె—'తిలుపేలా చాపసుడెనకు, అన్నాడు గనక'—తలుపుకూడా లేదు—బారంబాటగా వొచ్చేవాళ్లు లోపలికి రవచ్చు పోయేవాళ్లు బయటికి పోవచ్చు.మనుషుల కరువుచేతి నే గాబోలు ఆచార్య కృపలానీ, నూటికి 40 సీట్లు మాత్రమే పోటీ చేస్తామని ప్రకటించారు. అవునెండి, అపలే కొరతికొజులు, అంతికొన్నా యెందుకు దుబారా చెయ్యాలి— పొదుపనేది వుండాలంటారా అక్కర్లేదా?

ఆచార్యరంగా గారిం-కృషికార్‌లోక్ పార్టీసస్తు ధాన్యం తూర్పారబడుతున్నమనిషి. ఆతూర్పారబడుతున్నది ధాన్యమో, తాళ్లో మనకు తెలీదుగాని—తాలైనా మరేం ఫరవాలేదు. బ్రహ్మంగారు: 'తాలంతి జెరిగితే తానాయెనోయ్ తినువు, తింధన్న తానోయ్! తింధనాని,' అన్నారు. 'తాను' గావబంయేవిఁటంటే—బ్రహ్మపదార్థంగా మారి,'అహమస్మి బ్రహ్మ' అనుకుంటూ అమాంతం గాడీయెక్కి కూర్చోవచ్చునని తాత్పర్యం.

జనసంఘంవారి చిహ్నం, జ్యోతి

జ్యోతిర్మయానంద
నిర్వాణ సుఖకంద
నిఖిలేశ భవతిరణ
భవసాగరోత్తరణ'

గాలిలో దీపంపెట్టి దేవుడా నీ మహిమంటూ ఈ నెక్కభజనేవిఁటి స్వామీ? ఈ దీపంశెమ్మా భవనపల్ల భవసాగరాన్ని తరించి తే తరించవచ్చేమో గాని—యెన్నికల మహాసాగరాన్ని తరిందటం మాత్రం దుర్గమం.—అంగుళాల వియోజనవోటింగ్ యేర్పడి 18 కోట ప్రజానీకం తమ భవిష్యత్తును నిర్ణయించుకోవటానికి సంసిద్ధులై కూర్చున్న ఈ మహాతరుణంలో వారి ఈ శౌర్యాభిజన.

హిందూ మహాసభవారి చిహ్నం. 'రౌతూ—గుర్రం—గుర్రం చెప్పిన మాట వినకుండా మొగాయిందుతోంది. 'మాహారుమువ తా నెక్కిన బారాని గుర్రము గ్రక్కున పడువుంగ వలగుగదరా సుమతీ!' సుమతీ-ఓ మంచి బుద్ధిగలవాడా? 'రాజకీయాలతో జోక్యం పెట్టకోవన్న పెద్దమనిషివి, మళ్లా యీ అంకెకురాని మలపక్రాన్ని యెక్కి యెందుకు బయలుదేరావు సోదరా!' అని పరమార్థం.

షెడ్యూలు తిరగతుల చిహ్నం ఏనుగు— 'భారతి దేశంలో బడా మనిషి యెవ్వరూ లేరని 'ఈ మధ్య అంటేస్కార్ వాపోతున్నారు. తినే స్వయంగా ఈ గజానురూపధారం ధరించి జనాన్ని చిదకదొక్కబోతున్నట్లున్నారు. గజాసురుడు కాశ్మీర్‌ను పగలగొట్టాలంటున్నారు.

విప్లవ సోషలిస్టుపార్టీ చిహ్నం— 'ఎడ్డోపార, పెడ్డోపారా'—ఇంతికంటే కార్యక్రమం మటుకేమిటి?

రామరాజ్య పరిషత్తు, వారిచిహ్నం 'ఉదయభానుడు'. అంగవస్త్రాలు కట్టుకుని అరుణోదయాలనన చెప్పుతూ ఉత్తాలు బస్కీలూ తీస్తున్నారు. 'మొదట

ఉచితము
మా స్టోరును వ్యాప్తిపరచుటకు 15 జాయుల్ను రిక్షువాచిలు, ఉపయోగకరమైన ఇంకు అనేక సామానులు రు 2/8/- లకు యిస్తున్నాము. పూర్తి వివరములకు వ్రాయండి.
VISHNU CO-OP. STORE.
Ltd 610, Lajpat Market, Delhi.

ప్రకటన
సోడా వాటర్ పానీయములకు
అవసరమగు గాస్, సిలండర్లు, ఎసెన్సులు, శాకరిన్, క్రోక్ కౌంగులు, సీసాలు, రసాయనములు, లేబిల్సు వగైరాలకు మాతో లావాదేవీలు జరపండి. ధరలు మిక్కిలి ఆకర్షణీయమైనవి. సరళ జాబితాకు వ్రాయండి.
Messrs. Mukherjee & Sons,
3, Hazra Street, Calcutta 1.
Tel. add: Tardasu. (Calcutta)

కాశ్మీర్
అన్నిదగుళలకు ఔషధప్రదాత
గిరజా & కో. రాజమండ్రి

విజ్ఞాపనము చేయుయేసు
యేసు ప్రభువు నిజమైన మరణమునొందవలసిన గడియ లాసన్నమగుచున్నవి. అప్పుడాయన తన్ను గూర్చియు తన శి